WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

23-12-2024



## రాష్ట్ర అభివృద్ధికి వెన్నుముక సింగరేణి

కార్మికులు, అధికారులు, సిబ్బందికి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

02





## ప్రజలకిచ్చిన ప్రతి హామీ అమలు చేస్తాం

- నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు
- సంక్రాంతి నుంచి ఇందిరమ్మ ఇండ్లు
- నగరానికి నీటి సరఫరా కోసం 220 కోట్లతో అమృత్ ద్వారా పనులు
- మున్నేరు రిటైనింగ్ వాల్స్ నిర్మాణానికి నిపుణుల కమిటీ
- డంపింగ్ యార్డ్ రోడ్డు విస్తరణకు కోటి 15 లక్షలు
- స్లాటర్ హౌస్ నిర్మాణానికి 8 కోట్లు మంజూరు
- రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

02




# వెలుగుల వేణి... మన సింగరేణి

## ఆధునిక టెక్నాలజీతో కొత్తపుంతలు

- బొగ్గు నుంచి విద్యుత్ కాంతుల వరకు
- సీఎం రేవంత్ ప్రత్యేక దృష్టితో రెట్టించిన ప్రగతి
- కార్మిక సంక్షేమంపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్
- కాంటాక్ట్ కార్మికులకు కూడా బోనస్
- చీకటి సూర్యులకు వెలుగు రేఖలు

సిరివెలుగులను విరజిమ్మే సింగరేణి బంగారం అణువణువున ఖనిజాలు నీ తనువుకు సింగారం అంటూ ... తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతంలో సింగరేణి వైభవానికి అద్దం పట్టే అక్షరాలు ఇవి..సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పేరు వినగానే రాష్ట్రంలో బొగ్గు గనులు గుర్తుకు రావడం సహజం. బొగ్గు ఉత్పత్తిలో అధునాతన టెక్నాలజీని ఉపయోగిస్తూ, ప్రతి యేటా నిర్దేశిత లక్ష్యాలను అధిగమిస్తూ, ప్రగతిపథంలో దూసుకుపోతున్న సింగరేణి సంస్థ. గోదావరి లోయలో సింగరేణి ఓ జీవనాడి.. భిన్న సంస్కృతుల వేదిక, కార్మికులు తమ చమటను సిరులుగా మలిచే అద్భుత ప్రపంచం.

భద్రాద్రి కొత్తగూడెం, మహా



06

### టెక్నాలజీతో కొత్తపుంతలు

ఒకప్పుడు తట్టా చెమ్మస్‌తో బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించిన సింగరేణి, కాలానుగుణంగా కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ఉత్పత్తిలో అనేక కొత్త రికార్డులు నెలకొల్పుతోంది. బొగ్గు ఉత్పత్తి కార్యకలాపాలు ప్రారంభమైన 1889లో ఏటా 59వేల 671 టన్నుల బొగ్గు తవ్విన కంపెనీ, ప్రస్తుతం 28 అండర్?గ్రౌండ్? బొగ్గుగనులు, 18 ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల ద్వారా 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంతో దూసుకు పోతున్నది. భూమి పొరల్లో దాగి ఉన్న నల్లబంగారు మాగాణిని వెలికి తీస్తూ సిరులను కురిపిస్తున్న సింగరేణికి 1889లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభమయ్యింది. 1920 డిసెంబర్ 23న ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌గా అవతరించింది. 1945లో కంపెనీలోని మెజారిటీ వాటాను హైదరాబాద్ రాష్ట్రం కొనుగోలు చేసింది. 1949లో హైదరాబాద్ ప్రభుత్వం ఈ కంపెనీని ఇండస్ట్రీయల్ ఫండ్ ట్రస్ట్‌కు అప్పగించింది.



## డోర్ టూ డోర్ ఇందిరమ్మ సర్వే..

- కూసుమంచి మండలం వేగంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే..
- 45శాతం పూర్తి..
- పర్యవేక్షణ చేస్తున్న పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు

04

FOLLOW: @ANNTELUGU
23-12-2024
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## రాష్ట్ర అభివృద్ధికి వెన్నుముక సింగరేణి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**మణుగూరు, డిసెంబర్ 22, మహా:** సింగరేణి కాలరీస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బొగ్గు ఉత్పత్తి ద్వారా రాష్ట్ర, దేశ ఇంధన అవసరాలను తీర్చడంలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తూ, రాష్ట్రానికి తలమానికంగా నిలుస్తోందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సింగరేణి వెన్నెముకగా నిలుస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. తెలంగాణలోని ఆరు జిల్లాల్లో లక్షల మంది ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనాధారంగా ఉన్న సింగరేణిని కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం చేయకుండా ఇతర రంగాలలోకి కూడా ప్రవేశించి మరింత విస్తరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. సింగరేణి సంస్థ సుస్థిర భవిష్యత్ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, శ్రమశక్తిని చాటుతూ సంస్థను అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితమవాలని కోరారు.

## సమిష్టి కృషితోనే లక్ష్యాలు సాధించాలి



**మణుగూరు, డిసెంబర్ 22, మహా :** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని కేసిహెచ్ పీలో తీసుకుంటున్న రక్షణ చర్యలు అభినందనీయమని జిఎం ఈఅండ్ ఎం తిరుమల్ రావు అన్నారు. ఆదివారం కే సి హెచ్ పి లో జరిగిన 55వ రక్షణ వారోత్సవాల్లో భాగంగా ఆయన పాల్గొని మాట్లాడారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి అందరూ కృషి చేయాలని సమిష్టి కృషితోనే లక్ష్యాలు సాధించాలని అధికారులు, సూపర్వైజర్ల సూచనలతో పనులు చేస్తూ నాణ్యమైన బొగ్గుని అందించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాబ్రియల్ రాజు, వైద్యులు సురేష్, మహేంద్ర నాథ్,కుమార్, శ్రీనివాస్, కే సి హెచ్ పి అధికారులు సందీప్, రామకృష్ణ, పిట్ సెక్రటరీ వర్మ పాల్గొన్నారు

## ముక్కోటి ఉత్సవాలకు రండి..



**భద్రాచలం, డిసెంబర్ 22, మహా:** జనవరి 9,10 తేదీల్లో జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ప్రత్యేక అతిధిగా హాజరుకావాలని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈవో రమాదేవి ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ను ఐడీఓసీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ కు ఆహ్వాన పత్రిక అందించి ఆశీర్వచనాలు అందించారు. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని సూచించారు.

## రోడ్ల మరమ్మతులకు నిధులను కేటాయించాలి



**మణుగూరు, డిసెంబర్ 22, మహా:** రహదారుల మర మ్మతులకు నిధులు కేటా యించాలని పినపాక నియో జకవర్గ శాసనసభ్యులు పా యం వెంకటేశ్వర్లు ఆదివారం ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ అభివృద్ధి కోసం పలు అభ్యర్థనలు సమర్పించారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గంలోని పలు గ్రామాలకు అవసరమైన బీటీ రోడ్లు, బ్రిడ్జిలు, సైడ్ డ్రైనేజీలు, రోడ్ల వెడల్పు, సెంట్రల్ లైటింగ్ మరియు డివైడర్ల ఏర్పాటుపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. అనంతరం మంత్రి స్పందించి త్వరలోనే అవసరమైన నిధులు మంజూరు చేయడం పై హామీ ఇచ్చారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని, ప్రజలకు మౌలిక సదుపాయాలు చేరే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.

# ప్రతి హామీ అమలు చేస్తాం

## నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు



**ఖమ్మం, డిసెంబర్ 22:మహా:** పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, సంక్రాంతి నుంచి ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వం కృషి చేస్తుందని, హౌసింగ్ శాఖ మన జిల్లా మంత్రి దగ్గర ఉంది కాబట్టి ఖమ్మంలో అధికంగా కేటా యింపు ఇవ్వాలని, నగరంలో జనాభా పెరిగిందని పేదలు ఎక్కువగా ఉన్నారని, ఇక్కడ అధికంగా మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. రాబోయే 4 సంవత్సరాలలో పేదలకు గతంలో లాగా కాలనీలలో ఇండ్లు నిర్మించి అందించడం జరుగు తుందని అన్నారు. పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందకపోతే స్థానిక ప్రజాప్రతినిధులు, కమీషనర్ ని కలవాలని, అర్హులందరికీ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. నగరానికి నీటి సరఫరా కోసం 220 కోట్లతో అమృత్ క్రింద పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో వం దల కారణంగా ముంపు రాకుండా ఉండేందుకు ప నులు చేపట్టేందుకు 250 కోట్లు మంజూరు చేసామని, త్వరలో పనులు ప్రారంభించి రాబోయే వర్షాకాలంలో అటువంటి పరిస్థితులు రాకుండా చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు. మున్నేరుకు రెండు వైపులా రిటైనింగ్ వాల్స్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, మొన్న వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకుని నూతనంగా నిపుణుల కమిటీచే అంచనాలు తయారు చేస్తున్నామని అన్నారు.

**ఖమ్మం నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఆదివారం మంత్రి, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి కార్పొరేషన్ పరిధి లో అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి పనులకు, రోడ్డుకు భూమి ఇచ్చిన మదన్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు నిర్మాణం బాగా ఉంటే భూముల ధరలు పెరుగుతాయని అన్నారు. భగవంతుడు ఇచ్చిన శక్తి మేరకు పేదలకు సహాయం చేసేందుకు చర్యలు తీసు కుంటామని అన్నారు.**

### డంపింగ్ యార్డ్ రోడ్డు విస్తరణ కోసం కోటి 15 లక్షలు

డంపింగ్ యార్డ్ రోడ్డు విస్తరణ కోసం కోటి 15 లక్షలు మంజూరు చేశామని అన్నారు. నగరంలో స్లాటర్ హౌస్ నిర్మాణానికి 8 కోట్లు మంజూరు చేసామని, 500 ఎకరాలలో ఉన్న వెలుగు మట్ల అర్బన్ పార్కును నెహ్రూ జూలాజికల్ పార్క్ లాగా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఖమ్మం ఖిల్లా వద్ద పదిహేను, ఇరవై కోట్లు ఖర్చు పెట్టి రోప్ వే ఏర్పాటు చేయడానికి, అక్కడ కొంత సమయం ఆహ్లాదంగా గడిపే పరిస్థితులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో 57వ డివిజన్ కార్పొరేటర్ యం.డి. రఫీద బేగం, కార్పొరేటర్ కమర్తపు మురళి, ప్రజా ప్రతినిధులు, పబ్లిక్ హెల్త్, మునిసిపల్ ఇంజనీరింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**కొత్తగూడెం డిసెంబర్ 22 మహా:** ఆదివారం కొత్తగూడెం విద్యానగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, తూము చౌదరి, నాగేంద్ర త్రివేది, తుళ్లూరి బ్రహ్మయ్య, కోనేరు చిన్ని, ఐఎన్టియుసి వైఎస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న మాట్లాడుతు సర్వమత సారాంశం ఒక్కటేనని మనుషులను ప్రేమించి, ఆదరించి ఆదుకోవడమేనన్నారు. సర్వమత సారాంశం ఒక్కటే అనే విధంగా క్రిస్టియన్ పాస్టర్ లతో పాటు, పలువురు పూజారులు, మౌలానాలతో ప్రార్థన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసును స్తుతిస్తూ ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మైనార్టీ పెద్దలు, హిందు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
23-12-2024
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు




ఆన్ లైన్ మోసాలు, అధిక వడ్డీ వేధింపులను అరికట్టేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసు కుంది. గత కొన్ని సంవత్స రాలుగా అనుమతిలేని ఆన్ లైన్ యాప్స్ ఆగడాలు ఎక్కువవుతు న్నాయి. ఆన్ లైన్లో చిన్నచిన్న మొత్తాలు అప్పుగా ఇచ్చి అధిక వడ్డీకింద వంద రెట్లు ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నాయి. ఎవరైనా చెల్లించలేకపోతే ఫో న్లో ఉండే కాంటాక్స్, ఇమేజెస్ తీసుకుని అసభ్య సందేశాలు పంపడం, ఫొటోలు మార్ఫింగ్ చేసి వేధించడం ఎక్కువైంది. ఈ ఆన్ లైన్ రుణదాతల దుష్ప వర్తనకు చాలా మంది ఆత్మహ త్యలు చేసుకుంటున్నారు.

ఖమ్మం, మహా

# యాప్ లోన్ వేధింపులకు చెక్!

## కొత్త చట్టం తీసుకురానున్న కేంద్రం

కేంద్ర ప్రభుత్వం ఈ దారుణాలను ఆపేందుకు పకడ్బందీ చట్టం తీసుకురావాలని నిర్ణయించింది. కేంద్రం తీసుకొస్తున్న ఈ సరికొత్త చట్టం ద్వారా అనుమతి లేకుండా భౌతికంగా లేదా డిజిటల్ రూపంలో రుణాలివ్వడంనేరంగా పరిగణిస్తారు. ఇలా రుణాలిచ్చేవారికి 10 ఏళ్ల వరకు జైలు శిక్షతోపాటు రూ.కోటి జరిమానా విధించేలా కొత్త బిల్లును ప్రతిపాదిస్తున్నారు. అనియంత్రిత రుణ కార్యకలాపాలను నిషేధించడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఆర్బీఐ 2021లోనే ప్రతిపాదించింది. వినియోగదారుల ప్రయోజ నాలను పరిరక్షించేందుకు ఈ చట్టం చాలా అవస రమని అప్పట్లోనే అభిప్రాయపడింది. ఆర్బీఐ లేదా ఇతర నియంత్రణ అధికారం ఉన్న సంస్థల అనుమతితోనే ఫైనాన్స్ వ్యాపారం చేసేందుకు అనుమతించాలని ప్రభుత్వానికి ప్రతిపాదించింది. నియంత్రిత రుణాలకు సంబంధించిన ఏ చట్టం పరిధిలోకి రాని భౌతిక, డిజిటల్ లేదా ఇతర మార్గాల్లో నిర్వహించే రుణ కార్యకలాపాలను (బంధువులకిచ్చే రుణాలు మినహా) అనియంత్రిత రుణ వ్యాపారంగా గుర్తించాలని బిల్లులో ప్రతిపాదించారు. ప్రభుత్వ సంస్థల అనుమతి లేకుండా రుణాలిచ్చే వారికి కనీసం రెండేళ్ల నుంచి ఏడేళ్ల జైలు శిక్షతోపాటు రూ. రెండు లక్షల నుంచి రూ.కోటి వరకు జరిమానా విధించాలని బిల్లులో ప్రతిపాదించారు. అదేవిధంగా రుణ గ్రహీతలను వేధించడం, అనైతికపద్ధతుల్లో బకాయిల రికవరీకి ప్రయత్నిస్తే మూడేళ్ల నుంచి పదేళ్ల జైలు శిక్ష విధించాలని భావిస్తోంది. ఈ బిల్లు చట్టం రూపం దాల్చితే ఆన్ లైన్ రుణ యాప్స్ కు అడ్డుకట్ట వేయొచ్చని భావిస్తున్నారు. గూగుల్ ప్లేస్టోర్లో చాలా యాప్స్ రుణాలిచ్చేందుకు ప్రభుత్వ అనుమతి తీసుకోలేదు. ఇలాంటి వాటిని గుర్తించి తొలగించాలని కేంద్రం గతంలోనే ఆదేశాలిచ్చింది. దీంతో 2022 -23 మధ్య సుమారు 2,200 మోసపూరిత యాప్స్ ను గూగుల్ డిలీట్ చేసింది. ఇంకా కొందరు మోసపూరిత పేర్లతో రుణాలిస్తామని అమాయకులను వంచిస్తున్నారు. దీంతో ఈ మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రం చట్టం తేవాలని నిర్ణయించింది. ఈ చట్టం అమలులోకి వస్తే గ్రామాల్లో అధిక వడ్డీలు వసూలు చేసే వడ్డీ వ్యాపారులకు చెక్ పెట్టే అవకాశం ఉంది.



## వీరయ్య బాబాయ్ గుండెపోటుతో మృతి

**నేలకొండపల్లి, డిసెంబర్ 22 మహా:** మండలం లోని పైనంపల్లి గ్రామానికి చెందిన మారగాని వీరయ్య (బాబాయ్) (75) గుండెపోటు తో ఆదివారం మృతి చెందాడు. మృతుడు గత 40 ఏళ్ల గా వివిధ వ్యాపారాలు నిర్వహి స్తూ...అందరితో కలిసిమెలిసి ఉండేవారు. రాజకీయాలకు అతీతంగా, అధికారులు సైతం ప్రతీ ఒక్కరూ బాబాయ్ గా పిలిచేవారు. వీరయ్య కంటే కూడ తనను బాబాయ్ అని అడ్రస్సు అడిగితేనే తెలుస్తుందంటే అశ్చర్యం కలగకమానదు. ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడు స్థానిక కంఠమహేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ గా పని చేశారు.

## తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత పరీక్షలు




**తల్లాడ డిసెంబర్ 22 (మహా న్యూస్) :** తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఈరోజు అన్నారు గూడెం సాయిబాబా గుడి దగ్గర ఉచిత (డయాబెటిస్) షుగర్, బిపి పల్స్, నిర్ధారణ పరీక్షలు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ ఈరోజు అన్నారు గూడెంలో సాయిబాబా గుడి దగ్గర ఉచిత షుగర్ బీపీ పల్స్ నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగింది వీరిలో ఇద్దరికీ షుగర్ ఉన్నట్లు నిర్ధారణ కావడంతో గవర్నమెంట్ హాస్పిటల్కు వెళ్లి చెక్ చేయించుకోవలసినదిగా తెలియజేసినాము. ఈ కార్యక్రమంలో డిసి వేమిరెడ్డి వెంకట నారాయణ రెడ్డి, లయన్ సభ్యులు దొబ్బల శ్రీనివాసరావు, గ్రామ అధికారులు తుమ్మలపల్లి రమేష్ గ్రామ ప్రజలు మొదలగువారు పాల్గొన్నారు.

## గోల్లపాడులో జెర్రిపోతుల అంజనీకి ఘన సన్మానం



**ఖమ్మం రూరల్, డిసెంబర్ 22 , మహా :** ఇటీవల కాంగ్రెస్ పార్టీ తెలంగాణ యూత్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన జెర్రిపోతుల అంజనీని ఖమ్మం రూరల్ మండలం గోల్లపాడు గ్రామంలో అక్కడి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. అలాగే పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బానోతు కిరణ్, ఖమ్మం రూరల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోటి రమణ, ఉపాధ్యక్షుడు బేతంపూడి మధులను సైతం సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మద్దిమల్లారెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్, మండల నాయకులు సందీప్, సింగిరెడ్డి బోసిరెడ్డి, శేఖర్ గౌడ్ , బత్తిని యాలాద్రి, కొండం సతీష్, ప్రశాంత్, మనోజ్ కుమార్, వెంకన్న ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంధకారంగా కేజీబీవీ విద్యార్థుల భవిష్యత్తు



**ఖమ్మం రూరల్, డిసెంబర్ 22, మహా :** గత పది రోజులుగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు నిర్వహిస్తున్న ధర్నాతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారిం దని, ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పిడిఎస్యు) జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ అన్నారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలోని కేజీబీవీలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమ్మెను నిరసిస్తూ పాఠ్యపుస్తకాలు పట్టుకొని విద్యార్థులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీను వెంకటేష్ అశోక్ అఖిల స్పందన సింధు మనీషా తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన

**ముదిగొండ డిసెంబర్ 22(మహా న్యూస్ ):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం డిమాండ్ చేశారు. పార్లమెంటు సమావేశాలలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ను అవమానిస్తూ అహంకారపూరితమైన మాటలను మాట్లాడటాన్ని నిరసిస్తూ ముదిగొండ ప్రధాన సెంటర్లో సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ఆదివారం అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల నాయకులు మందరపు వెంకన్న,టీఎస్ కళ్యాణ్, వేల్పుల భద్రయ్య,ఇరుకు నాగేశ్వరరావు,బట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వామియే శరణం అయ్యప్ప...!

**నేలకొండపల్లి, డిసెంబర్ 22 మహా:** మండల కేంద్రంలోని శ్రీ ఉత్తరేశ్వరస్వామి దేవాలయం లో అయ్యప్ప స్వామి భక్తుల ఇరుముడి కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. అర్చకులు కొడవటిగంటి శివయ్య ఆధ్వర్యంలో 41 రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్దలతో దీక్ష ను పూర్తి చేశారు. ఇరుముడి ని శబరిమల లో అయ్యప్ప సన్నిదానంలో అందించేందుకు ఆదివారం ఇరుముడి కార్యక్రమం ను నిర్వహించారు. దేవాలయంలో అయ్యప్ప నామస్మరణంలో మారుమోగింది. మాలధారణ భక్తులు ఆటా, పాటలతో సందడి చేశారు.

FOLLOW: @ANNTELUGU
23-12-2024
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## 80 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**వైరా, డిసెంబరు 22, మహా:** వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తన క్యాంపు కార్యాలయంలో 80 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆదివారం పంపిణీ చేశారు. ఐదు మండలాలు, వైరా మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులు ఈ చెక్కులను అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలతో రైతుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణానికి కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేశామని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వడ్డే నారాయణ, తెల్లారి చంద్ర ప్రకాష్, మంగీలాల్, స్వర్ణ నరేందర్, వైరా పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు, మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, వివిధ నాయకులు దొడ్డ పుల్లయ్య, పమ్మి అశోక్, నరవనేని అశోక్, మట్టూరు వెంకటేశ్వరరావు, పొదిలి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థలోని సమస్యలను పరిష్కరిస్తా



**ఖమ్మం , డిసెంబరు 22, మహా:** త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించినట్లు ఐతె విద్యా రంగంలోని ప్రతి సమస్యని పరిష్కరించేందుకు కృషి చేస్తా నని శ్రీ గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి అన్నారు .ఎమ్మెల్సీ అభ్యర్థిగా తనను గెలిపిస్తే సర్వీస్ రూల్స్ తయారు చేయించి గతంలో ఆగిపోయిన పదోన్నతులు ప్రతి ఉపాధ్యాయనికి దక్కే విధంగా కృషి చేస్తాను , సిపిఎస్ ను రద్దు చేయించి ఓపిఎస్ ను యిచ్చే విదంగా శత విధాల ప్రయత్నం చేస్తాను గతంలోనే ఇట్టి అంశంపైన పూర్తి స్థాయిలో పని చేసి మ్యానిఫెస్టోలో పెట్టించడం జరిగిందని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆర్టిఓ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గార్లపాటి ఉమాకర్ రెడ్డి , ఎస్ఎల్టిఏ రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తులు శ్రీనివాసచారి పాల్గొన్నారు

## నిరుద్యోగ కళాకారుల ఆధ్వర్యంలో పాలాభిషేకం



**ఖమ్మం సిటి, డిసెంబరు 22, మహా:** ఖమ్మం పట్టణంలో ఆదివారం నాడు మయూరి సెంటర్ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఖమ్మం జిల్లా నిరుద్యోగ కళాకారుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు , టి ఎస్ ఎస్ చైర్మన్ శ్రీమతి వెన్నెలక్క ల ఫ్లెక్సీ ఫోటోలకు పాలాభిషేకం చేశారు . ఈ సందర్భంగా ఉద్యమ నిరుద్యోగ కళాకారుల అధ్యక్షులు పాతకోటి నరసింహారావు మాట్లాడుతూ శనివారం రోజున జరిగిన శాసన సభ మండలలో ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నిరుద్యోగ కళాకారుల గురించి ప్రస్తావించడం జరిగిందని . గత ప్రభుత్వం ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు అన్యాయం చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కర్ష పుల్లయ్య , బొడ్డు నాగేశ్వర్ రావు , గుడిపల్లి పుల్లారావు , కొచ్చర్ల గురవయ్య , శ్రీకాంత్ , పొలూరి రాము , ఎస్కే ఫక్రుద్దీన్ , నరాటి చంద్రమోహన్ , గాదరి వెంకన్న పాల్గొన్నారు

## అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

**మధిర, డిసెంబర్ 22, మహా:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని అఖిలపక్ష నాయకుల డిమాండ్ చేశారు ఈ సందర్భంగా స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం నుండి కాంగ్రెస్ సిపిఎం సిపిఐ అఖిలపక్షం నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది.



# డోర్ టూ డోర్ ఇందిరమ్మ సర్వే

## ఇప్పటివరకు 45శాతం పూర్తి..

**పాలేరు,డిసెంబర్ 22,మహా:** ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నియోజకవర్గానికి 3,500 ఇస్తామని ప్రకటించడంతో, ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాలకు కలిపి 35 వేల ఇండ్లు రానున్నాయి దీని కింద లబ్ధిదారులకు బేస్? మెంట్, శ్లాబ్, వాల్స్, ఫైనల్ పేమెంట్ ద్వారా నాలుగు విడతల్లో రూ.5 లక్షలు మంజూరు కానున్నాయి. ఈ నాలుగు దశల్లో ప్రతి దశకు సంబంధించిన ఫొటోను యాప్? లో అప్? లోడ్? చేస్తేనే, పేమెంట్ మంజూరు చేస్తారని అధికారులు చెబుతున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి లబ్ధిదారుల ఎంపిక కోసం క్షేత్ర స్థాయిలో నిర్వహించే డేటా సేకరణ ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 6న ప్రారంభమైంది. ఆయా గ్రామాలు, పట్టణాల వారీగా పంచాయతీ కార్యదర్శులు,ఐకేపీ, అంగన్ వాడీ సిబ్బంది ఇంటింటి సర్వే కార్యక్రమంలో నిమగ్నమ య్యారు. అందులో భాగంగానే పాలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే షురూ అయ్యింది.

**మండలంలో 45శాతం పూర్తి..**

కూసుమంచి మండలంలోని మొత్తం 41 పంచాయతీలలో 16,325 కుటుంబాలు దరఖాస్తు చేసుకోగా ఇప్పటి వరకు 7వేలకు పైగా కుటుంబాలలో సర్వే పూర్తి చేశారు. కాగా ఇప్పటి వరకు 45శాతం సర్వే పూర్తి అయినట్లు కూసుమంచి ఎంపీవో రామచంద్రయ్య తెలిపారు.

**నిబద్దతతో సర్వే జరుగుతుంది**

కూసుమంచి మండలం లోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు ఇంటింటా సర్వే వేగవంతంగా జరుగుతుందని కూసుమంచి మండల పంచాయతీ అధికారి రామచంద్రయ్య తెలిపారు. దరఖాస్తుదారులు సొంత ఇంట్లో ఉంటున్నారా? కిరాయి ఇంట్లో ఉంటున్నారా? లాంటి 30 కాలమ్స్? ను యాప్? లో నమోదు చేస్తున్నారని తెలిపారు. ఖాళీ జాగా ఉంటే దాన్ని ఫొటో తీసి అప్?లోడ్ చేస్తున్నారని, మొదటి విడతలో ఖాళీ జాగా ఉన్న వారికి ప్రాధాన్యత ఇస్తుండడంతో, యాప్?లో తప్పనిసరిగా ఖాళీ జాగా ఫొటోను తీసుకుంటున్నారని తెలిపారు.

రామచంద్రయ్య, ఎంపీవో

### కూసుమంచి మండలంలో 16,325% కుటుంబాల సర్వే

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా తీసుకున్న ఈ దరఖాస్తుల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాదాపు 6.36 లక్షల అప్లికేషన్లు వచ్చాయి. ఖమ్మం జిల్లాలో అత్యధికంగా 3,57,869, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2,76,638 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీటన్నింటినీ అప్పట్లోనే ఆన్? లైన్? చేశారు. అందులో భాగంగా కూసుమంచి మండలం మొత్తం 16,325 కుటుంబాలు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోగా, ఆ దరఖాస్తులన్నింటికి డేటాను సేకరించనున్నారు. ప్రతి ఇంటికి తిరిగి ఆ డేటా ప్రకారం దరఖాస్తుదారుల దగ్గరకు వెళ్లిన సిబ్బంది, వారి నుంచి వివరాలను సేకరిస్తారు.

## సర్వ శిక్ష ఉద్యోగుల న్యాయ డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి: టీయూసీఐ



**ఖమ్మం సిటీ, డిసెంబర్ 22 , మహా:** జిల్లాలో 12 రోజులుగా సమ్మెలో ఉన్న సర్వ శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోవడంపై టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామయ్య తీవ్ర విమర్శలు చేశారు. కనీస వేతనాల అమలు, ఉద్యోగ భద్రత, ప్రసూతి సెలవులు, పీఎఫ్–ఈఎస్ఐ వంటి సేవల కల్పన కోసం ఉద్యోగులు శాంతియుతంగా సమ్మె చేస్తున్నారని, అయినప్పటికీ జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగులు విద్యార్థుల భవిష్యత్ కోసం నిరంతరం కృషి చేస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడుతున్నారని, వారిపై నిర్లక్ష్యం చూపడం సిగ్గుచేటన్నారు. 12 రోజులుగా విద్యార్థులు విద్యా అవకాశాలు కోల్పోతున్నప్పటికీ, ప్రభుత్వం ఉద్యోగులతో చర్చలు జరపకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. గత ప్రభుత్వాల కాలంలోనూ సర్వ శిక్ష ఉద్యోగులను పట్టించుకోలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఏ చర్యలు తీసుకోలేదని అన్నారు. ప్రభుత్వ వాగ్దానాలు నీటి మీద రాతల్లా మిగిలిపోయాయని, ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తూ రోడ్లపైకి వచ్చే పరిస్థితి తీసుకొచ్చిందని జి. రామయ్య మండిపడ్డారు.

మహా పత్రిక
ANN తెలుగు

# కబలిస్తున్న రియల్ ఎస్టేట్



కామేపల్లి మండలం ఖమ్మం జిల్లాలో పూర్తిగా ఏజెన్సీ మండలం ఇంతకాలం ప్రశాంతంగా ఉన్నటువంటి భూభాగం ఒక్కసారిగా రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగించడానికి గిరిజనేతరులు పంజా విసిరారు మండల పరిధిలో కామేపల్లిసాయి బాబా ఆలయం పక్కన గ్రామ కంఠభూమిలో మద్దులపల్లి గంగమ్మ దేవాలయం ఎదుట వ్యవసాయ భూమిలో కొత్త లింగాల సెంటర్లో రోడ్డు కిరువైపులా పండితాపురం గ్రామ బైపాస్ రోడ్డు పక్కన రియల్ ఎస్టేట్ దందా కొనసాగుతోంది ఇక్కడ ఉన్న గిరిజన సమాజం గిరిజన చట్టాలు ఉన్నాయి ప్రశాంతంగా ఎవరి పనులలో వాళ్ళు ఉన్నారు ఇదే అదునుగా డబ్బు సొమ్ము చేసుకోవడం కోసం వన్ బై సెవెంటీ చట్టాన్ని తుంగలకు తొక్కి ఒక్క కుంట భూమిని 15 నుండి 20 లక్షల మధ్య కొనుగోలు అమ్మకాలు కొనసాగుతా ఉన్నాయి.

కామేపల్లి .. (మహా )

ఏజెన్సీ ప్రాంతంలో గిరినేతరులు అసలే కొనుగోలు అమ్మకాలు చేయరాదు ఆ చట్టాలు వారికి అడ్డు ఉన్నాయంటే పొరపాటే చాప కింద నీరులా చట్టన్ని ఉల్లంఘించి భూవ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు అందుకు స్థానిక పంచాయతీ కార్యదర్శులు కూడా ఇంటి నెంబర్లు ఇవ్వడం గమనార్హం ఇలా కొనసాగితే గిరిజనుల చట్టాలు ప్రశ్నార్ధకంగా మారుతాయని సేవాలాల్ సేన యువజన మండల అధ్యక్షులు అజ్మీర కృష్ణ తన ఆవేదనని వ్యక్తం చేశారు రెవిన్యూ అధికారులు స్పందించి పంచాయతీ అధికారులు స్పందించి ఇకనైనా ఈ భూమి వ్యాపారాన్ని అరికట్టక పోతే గిరిజనుల బతుకు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంది వ్యవసాయ భూమిని కూడా యదేచ్ఛగా అమ్మకాలు కొనుగోలు కొనసాగుతా ఉన్నాయి ఇకనైనా అధికారులు స్పందించి చట్ట పరిధిలో పనిచేయకపోతే ఇబ్బందిగా మారే ప్రమాదం పొంచి ఉంది

## కేజీబీవీ ఎదుట పీడీఎస్యూ నిరసన



**ఖమ్మం అర్బన్, డిసెంబర్ 22 , మహా:** కస్తూరిబా బాలికల విద్యాలయాల్లో విద్యాభ్యాసం నిలిచిపోవడం దుర్మార్గమని పీడీఎస్యూలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ మండిపడ్డారు. విద్యార్థినుల భవిష్యత్తు ప్రమాదంలో పడకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఖమ్మం అర్బన్ కేజీబీవీ పాఠశాల వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించిన పీడీఎస్యూలో, పాఠ్యాంశాలు కొనసాగకపోవడం వల్ల విద్యార్థినులు తీవ్రమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నిరసన కార్యక్రమంలో పీడీఎస్యూలో ఖమ్మం నగర కార్యదర్శి యశ్వంత్, ఉపాధ్యక్షులు స్టాలిన్, నాయకులు కార్తీక, దీపిక, నవీన, సంధ్య, స్వరూప, అనూష, దీప్తి, అనిత పాల్గొన్నారు.

## అమిత్ షాను బర్తరఫ్ చేయాలి: సిపిఐ డిమాండ్



**కొణిజర్ల, డిసెంబర్ 22: మహా:** రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించిన హెూంమంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసి, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సిపిఐ వైరా నియోజకవర్గ ఇన్‌చార్జ్ యర్ర బాబు డిమాండ్ చేశారు. కొణిజర్ల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు.ఈ సందర్భంగా యర్ర బాబు మాట్లాడుతూ అంబేద్కర్‌ను అవమానించడం భారత ప్రజల విశ్వాసాన్ని ద్రోహం చేసినట్లేనని విమర్శించారు. అమిత్ షా రాజీనామా చేయకుంటే ఆయనను మంత్రివర్గం నుంచి తప్పించాలన్నారు. తండు సోమయ్య, గొడ్డు గొర్ల శ్రీను, ఎస్.కె. రజాక్, బన్నె నాగేశ్వరరావు తదితరులు.

## సంపూర్ణ రుణమాఫీ పై చలో కలెక్టరేట్



**పాలేరు, డిసెంబర్ 22,మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ అమలులో తీవ్ర జాప్యంతో పాటు సంపూర్ణంగా జరగకపోవటం ఖండిస్తుందని తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు తొటకూరి రాజశేఖర్, బిక్కసాని గంగాధర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి వాగ్దానాలు అత్యంత ప్రధానమైనటువంటిది రెండు లక్షల రుణమాఫీ అని అన్నారు. దీంతో చాలామంది రైతాంగం కాంగ్రెస్ వైపు ఓటు బదలాయింపు చేయడం జరిగిందని, రుణమాఫీ కోసం రూ.30 వేల నుండి రూ. 2 లక్షల లోపు రుణమాఫీని చేయటం కోసం రైతులు ఎదురుచూస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి రుణమాఫీ సంపూర్ణంగా జరిగిందని పండగ చేసుకోమని ముఖ్యమంత్రి ప్రకటించటం హాస్యాస్పదంగా ఉందన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు

**ఖమ్మం సిటి, డిసెంబరు 22, మహా:** జీసస్ క్రీస్తు ప్రేమ, దయ, కరుణకు ప్రతిరూపమని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావేద్ పేర్కొన్నారు. నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం సంజీవరెడ్డి భవనంలో ఘనంగా నిర్వహించిన సెమీ క్రిస్టమస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకుడు పేరం యశ్వంత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.కేక్ కట్ చేసి ప్రారంభమైన వేడుకల్లో జావేద్ మాట్లాడుతూ, జీసస్ బోధనల మాదిరిగా కాంగ్రెస్ పార్టీ ప్రేమ, జాలీతో ప్రజల పక్షాన నిలుస్తుందని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రతిపక్షాల విమర్శలను ప్రజలు నమ్మవద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్, కార్పొరేటర్లు, మైనారిటీ నేతలు, సేవదళ్, ఆటో యూనియన్, కిసాన్ కాంగ్రెస్ నేతలు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## అమిత్ షావ్యాఖ్యలకు అఖిలపక్షపార్టీలు ఖండన!





**ఖమ్మం సిటి, డిసెంబర్ 22, మహా:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ చేసిన అవమానకర వ్యాఖ్యలను అఖిలపక్ష పార్టీలు ఖండించాయి. పార్లమెంటులో అమిత్ షా ఇష్టారాజ్యంగా మాట్లాడారని, ఆయన వైఖరి రాజ్యాంగ విరుద్ధమని , ఆయనను వెంటనే భర్తరఫ్ చేయాలని అఖిలపక్ష నాయకులు కోరారు. ఆదివారం అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యాన ఖమ్మంలోని ధర్నా చౌక్ నుండి జిల్లా పరిషత్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. దేశంలో కులం, మతం, ప్రాంతం ఆధారంగా సమాజ మనుగడ ఉండకూడదని అంబేద్కర్ భావించారనీ, ఆమేరకు రాజ్యాంగంలో రక్షణలు ఏర్పాటు చేశారని వివరించారు. ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు, పేదలకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే రక్షణగా ఉందని అభిప్రాయపడ్డారు. రాజకీయాల కోసం ఏది పడితే అది రాజ్యాంగ సభలో మాట్లాడటం అమిత్ షా అహంకారానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, సిపిఐ నాయకులు దండి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ లో చేరిన మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు

**తల్లాడ డిసెంబర్ 22 (మహా న్యూస్) :** తల్లాడ లో ఆదివారం తేదేపా రాష్ట్ర నాయకులు కేతినేని. హరీష్, టీడీపీ మండల రావూరి రవి ప్రసాద్. వెంకటేశ్వరరావు, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ధూపాటి భద్ర రాజుని తేదేపా పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానిచడం జరిగింది.గతం లో రెండు సార్లు టీడీపీ మండల అధ్యక్షులు గా ధూపాటి భద్రరాజు పనిచేయడం జరిగింది.అని మరల తిరిగి మళ్ళీ ఇదే పార్టీ కి రావడం చాలా సంతోషంగా ఉంది అని తల్లాడ మండలం లో తెలుగు దేశం పార్టీ కి మళ్ళీ పూర్వ వైభవం రానున్నదని టీడీపీ నాయకులు కేతినేని.హరీష్ గారు అన్నారు.ఈ కార్యక్రమం లో టీడీపీ మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు, సరికొండ శ్రీనివాసరాజు, దగ్గుల శివారెడ్డి, రావూరి రవిప్రసాద్,నారాపోగు. ప్రసాద్, నున్నా. రామారావు పాల్గొన్నారు

## అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

**తల్లాడ డిసెంబర్ 22 (మహా న్యూస్) :** తల్లాడ స్థానిక మండల కేంద్రంలో సిపిఎం కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అయినల రామలింగేశ్వర రావు మాట్లాడుతూ ఈనెల 18వ తేదీన పార్లమెంటులో అంబేద్కర్ను అవమానపరిచే విధంగా అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. బిజెపి 400 సీట్లు ఇస్తే మారుస్తామని చెప్పటం బిజెపి ఆర్ఎస్ఎస్ కుట్ర ఉందని కుల,మత, ప్రాంతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని బిజెపి చేస్తున్న కుట్రను దేశ ప్రజలందరూ ఐక్యంగా తిప్పి కొట్టాలని అన్నారు .

FOLLOW: @ANNTELUGU
23-12-2024
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# వెలుగుల వేణి మన సింగరేణి

- బొగ్గు నుంచి విద్యుత్ కాంతుల వరకు
- ఆధునిక టెక్నాలజీతో కొత్తపుంతలు
- సీఎం రేవంత్ ప్రత్యేక దృష్టితో రెట్టించిన ప్రగతి
- కార్మిక సంక్షేమంపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్
- కాంటాక్ట్ కార్మికులకు కూడా బోనస్
- చీకటి సూర్యులకు వెలుగు రేఖలు

సిరివెలుగులను విరజిమ్మే సింగరేణి బంగారం అణువణువున ఖనిజాలు నీ తనువుకు సింగారం అంటూ ... తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతంలో సింగరేణి వైభవానికి అద్దం పట్టే అక్షరాలు ఇవి..సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పేరు వినగానే రాష్ట్రంలో బొగ్గు గనులు గుర్తుకు రావడం సహజం. బొగ్గు ఉత్పత్తిలో అధునాతన టెక్నాలజీని ఉపయోగిస్తూ, ప్రతి యేటా నిర్దేశిత లక్ష్యాలను అధిగమిస్తూ, ప్రగతిపథంలో దూసుకుపోతున్న సింగరేణి సంస్థ. గోదావరి లోయలో సింగరేణి ఓ జీవనాడి.. భిన్న సంస్కృతుల వేదిక, కార్మికులు తమ చమటను సిరులుగా మలిచే అద్భుత ప్రపంచం.. పుడమితల్లి పొత్తిళ్లల్లో నిగూడంగా ఉన్న నల్లబంగారాన్ని తవ్వితీస్తూ దేశ పారిశ్రామిక రంగానికి జవసత్వాలను, దక్షిణాది రాష్ట్రాలకు వెలుగు రేఖలను పంచుతున్న వెలుగుల వేణి.. మన సింగరేణి. సరిగ్గా 138 సంవత్సరాల క్రితం 1886 సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించిన సంస్థ, 1920 సంవత్సరంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ గా పేరు నమోదుతో సింగరేణి సంస్థగా రూపాంతరం చెంది, శతాబ్దం ఘన చరిత్రతో దినదినం అభివృద్ధి చెందుతూ, దక్షిణ భారతదేశానికి వెలుగులు పంచుతూ, ప్రగతి పథంలో పయనిస్తూ, ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తూ, తెలంగాణ కొంగ బంగారంగా విరాజిల్లుతుంది. నేడు 139వ అవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్న వేళ మహా ప్రత్యేక కథనం..

భద్రాద్రి కొత్తగూడెం, మహా

## బొగ్గు తవ్వకాలలో ఘన చరిత్ర

సింగరేణి నల్లబంగారం.. తెలంగాణకు కొంగు బంగారం. దక్షిణ భారతానికి వెలుగులు అందిస్తూ.. ఉత్తర తెలంగాణ దశనే మార్చేసిన సిరుల వేణి. వేలాది మందికి ఉపాధి కల్పిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని సమకూరుస్తోంది. ప్రగతి పథంలో దూసుకు పోతోంది.

## ఆధునిక టెక్నాలజీతో కొత్తపుంతలు

ఒకప్పుడు తట్టా చెమ్మస్‌తో బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించిన సింగరేణి, కాలానుగుణంగా కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ఉత్పత్తిలో అనేక కొత్త రికార్డులు నెలకొల్పుతోంది. బొగ్గు ఉత్పత్తి కార్యకలాపాలు ప్రారంభమైన 1889లో ఏటా 59వేల 671 టన్నుల బొగ్గు తవ్విన కంపెనీ, ప్రస్తుతం 28 అండర్?గ్రౌండ్? బొగ్గుగనులు, 18 ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల ద్వారా 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంతో దూసుకుపోతున్నది. భూమి పొరల్లో దాగి ఉన్న నల్లబంగారు మాగాణిని వెలికి తీస్తూ సిరులను కురిపిస్తున్న సింగరేణికి 1889లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభమయ్యింది.

MAHA SPECIAL

## బొగ్గుట్టలో మొదలై..

బొగ్గుబాబుల ప్రస్థానం ఉమ్మడి ఖమ్మం జిల్లా బొగ్గుట్టలో మొదలైంది. నేడు ఎన్నో రాష్ట్రాలకు వెలుగులు అందిస్తున్న సంస్థ.. నాడు ఎన్నో కఠిన పరిస్థితులను, ప్రమాదాలను ఎదుర్కొంది. గతంలో భద్రాచలం పుణ్యాక్షేత్రానికి రవాణా సౌకర్యం లేకపోవడంతో భక్తులు వివిధ ప్రాంతాల నుంచి కాలి నడక, ఎడ్లబండ్ల మీద ప్రయాణం సాగించేవారు. అప్పుడు అంతా దట్టమైన అడవే. మార్గమధ్యంలో భక్త బృందాలు విశ్రాంతి తీసుకునేవారు. ఇల్లెందు అటవీ ప్రాంత సమీపంలో విశ్రాంతి తీసుకుంటూ, వంట చేసుకుంటున్న ఓ బృందానికి రాళ్లు మండు తూ కనిపించాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న సమీప క్రిస్టియన్ మిషనరీ బ్రిటీష్ అధికారులకు సమాచారం అందిం చింది. రంగంలో దిగిన నాటి బ్రిటీష్ ఇంజినీర్ విలియమ్స్ కింగ్ 1871లో బొగ్గు అన్వేషణ ప్రారంభించారు. 20 ఏళ్ల సుదీర్ఘ పరిశోధన అనంతరం 1889లో ఆయన కృషి ఫలించింది. తొలిసారిగా ఇల్లెందులో బొగ్గును బయటకు తీసి చరిత్ర సృష్టించారు. ఈ కారణంగా ఇల్లెందు(బొగ్గుట్ట)లో బొగ్గు తవ్వకాలు చేపట్టారు.

## బొగ్గు నుంచి విద్యుత్ కాంతుల దాక

మొదట్లో చాల కొద్ది ప్రాంతానికే పరిమితమైన సింగరేణి బొగ్గు గనులు.. కాల గమనంలో విస్తరించాయి. ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో విస్తరించి ఉన్న గోదావరి పరీవాహక ప్రాంతంలోని 350 కిలో మీటర్ల మేర నిక్షిప్తమై ఉన్న అపారమైన బొగ్గు ఖనిజాన్ని ఈ సంస్థ తవ్వి తీస్తోంది. దక్షిణ భారతదేశంలో సుమారు నాలుగు వేల పరిశ్రమలకు, విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు కావలసిన ఇంధనం ఇక్కడి నుంచే సరఫరా అవుతోంది. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి భాగస్వామ్యంలో కొనసాగుతోంది.మూడు తరాల కార్మికుల చెమట చుక్కలకు ప్రత్యక్ష నిదర్శనంగా సింగరేణి విరాజిల్లుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వందల కోట్ల రూపాయల ఆదాయం తెచ్చిపెడుతోంది.

## రాష్ట్రంలోనే అతిపెద్ద పరిశ్రమగా

సింగరేణి దినదిన అభివృద్ధి చెందుతుంది. ప్రతి సంవత్సరం బొగ్గు ఉత్పత్తిని పెంచుకునే రాష్ట్ర అభివృద్ధిలో తనదైన శైలిలో భూమిక పోషిస్తుంది. 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా ముందుకు పయనిస్తుంది. మొదట్లో కొన్ని ప్రాంతాలకే పరిమితమైన ఈ బొగ్గుగనులు కాలక్రమేణా రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాయి. గోదావరిలో 350 కిలోమీటర్ల మేర నిక్షిప్తమై ఉన్న అపార బొగ్గు నిలవలను సింగరేణి సంస్థ వెలికి తీస్తుంది.

## తగ్గిన కార్మికులు..

1998 తర్వాత సంస్థలో యాంత్రీకరణ, ప్రైవేటీకరణ పెరగడంతో క్రమంగా కార్మికుల సంఖ్య తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం ఉత్తర తెలంగాణలోని ఆరు జిల్లాల పరిధిలో 11 ఏరియాల్లో సింగరేణి సంస్థ విస్తరించి ఉంది. దీని పరిధిలో 22 భూగర్భగనులు (యూ 18 ఉపరితల గనుల (ఓసీ) నుంచి బొగ్గు ఉత్పత్తి జరుగుతోంది. సుమారు 28 వేల మంది యూజీల్లో, 11 వేల మంది ఓపెన్కాస్ట్ గనులు, ఇతర డిపార్ట్మెంట్లు, కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్నారు.

## థర్మల్ విద్యుత్కే సింహభాగం..

సింగరేణి సంస్థ ప్రతి ఏడాది ఉత్పత్తి చేసే బొగ్గులో 80 శాతం ధర విద్యుత్ సంస్థలకు సరఫరా చేస్తోంది. మిగతా 20 శాతం బొగ్గును సిమెంట్, స్పాంజ్ ఐరన్, పేపర్, సిరామిక్స్, ఆగ్రో, ఫార్మా తదితర పరిశ్రమలకు అందిస్తోంది. ఎనిమిది రాష్ట్రాలకు చెందిన సుమార రెండు వేలకు పైగా పరిశ్రమలు సింగరేణి నుంచి బొగ్గు దిగుమతి చేసుకుంటున్నాయి.సంస్థ ప్రతి కార్మికునికి లక్షల ప్రమాద బీమా సదుపాయం కల్పిస్తోంది.

## భద్రతకు ప్రాధాన్యం

ప్రమాదకరమైన ప్రదేశాల్లో పని చేస్తూ కార్మికులు బొగ్గు ఉత్పత్తి చేస్తుంటారు. అందుకే కార్మిక రక్షణకు సింగరేణి ప్రాధాన్యత ఇస్తోంది. అందులో భాగంగా తేలిక పాటి క్యాప్ల్యాంప్లు, అన్ని గనుల్లో ఎమర్జెన్సీ ఆప్సరేటర్లు, వివిధ రకాల విష వాయువుల ఉనికి కనుగొనే ఆధునిక పరికరాలు సంస్థ అందుబాటులో తీసుకొచ్చింది.